## ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ



కాలిపోతున్నపత్తిని పరిశీలిస్తున్న ఎస్ఐ వినయ్‌కుమార్

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** చినిగేపల్లిలో సోమవారం మధ్యాహ్నం పత్తి పంట కాలిపోయినట్లు ఎస్ఐ వినయ్‌కుమార్ తెలిపారు. ఎసై కథ నం ప్రకారం... గ్రామానికి చెందిన వాసర్ శివరెడ్డి పొలం వద్ద రేకుల షెడ్డులో ప్రదామాదశాస్తు షాట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయన్నారు. వ్యవసాయ పొలంలో దాచిన పత్తికి మంటలు అంటుకోవడంతో పత్తి కాలిపోయిందన్నారు. రైతులు దాచుకున్న 307 క్వింటాళ్ల పత్తిలో 30శాతం మేర కాలిపోయిం దని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ వివరించారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

## లీగల్ ఏయిడ్ డిపెన్స్‌సిస్టం ప్రారంభోత్సవం

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** జాతీయ,రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సూచనల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిధర్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంత్‌రావు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కోర్టు నందు లీగల్ ఏయిడ్ డిపెన్స్ కౌన్సిల్ సిస్టంను ప్రారంభించారు. డిఫెన్స్ ఏయిడ్ సిస్టంను రాష్ట్ర వ్యాప్తంగా 16 జిల్లాల్లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిసనఉజ్వల్ భూయాన్ పర్చువల్ పద్దతిలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించినట్లు శశిధర్‌రెడ్డి సూచించారు. జైలులో ఉన్న ఖైదీల తరపున వాదించుటకు సెషన్స్ కేసులను చీఫ్ లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దేవిదాస్ కౌన్సిల్ వాదిస్తార న్నారు. మేజిస్ట్రేట్ కోర్టులో గల ఖైదీల కేసులను అసిస్టెంట్ లీగల్ ఏయిడ్స్ డిఫెన్స్ కౌన్సిల్ విశ్వంబర్ రావు , కుమారి అశ్విని వాదిస్తారన్నారు. కార్యక్రమాన్ని జిల్లా జడ్జి శశిధర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు సుదర్శన్, పి రాజు, లావణ్య క్రిష్ణ అర్జున్, యం రాధాక్రిష్ణా చౌహాన్, పి లక్ష్మణ్‌చారరి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ప్రజావాణిలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

మెదక్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి ప్రజావాణి పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. సోమవారం జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదిదారుల నుండి అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్‌లతో కలిసి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్ణయాధికారాలు తీసుకునే జిల్లా అధికారులే తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని, అత్యవసరమైతే ముందస్తుగా అనుమతి పొంది తరువాత స్థాయి అధికారిని పంపాలని సూచించారు. ఇప్పటి వరకకు వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న 359 దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిపెట్టి వచ్చే ప్రజావాణి కార్యక్రమంలో నాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదిదారులతో కిక్కిరిసిన ప్రజావాణిలో కలెక్టర్ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ ఫిర్యాదిదారుల సమస్యలు సావధానంగా ఆలకించి, ఆప్యాయంగా పలు కరిస్తూ తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ధీమా కల్పించారు. ప్రతి ఫిర్యాదిదారులు ముందుగా కంప్యూటర్‌లో నెం బర్ జెనరేట్ చేసుకున్న తరువాతే ఫిర్యాదులు పరిశీలిం చారు. 60 దరఖాస్తులు రాగా అందులో ప్రధానంగా భూస మస్యలు, ధరణి, రెండు పడకల ఇళ్లు, ఆసరా పింఛన్లు, ఆర్థిక సమాయం, మూడు చక్రాల సైకిళ్లు తదితర వాటికి సంబంధించినవి ఉన్నాయి. అలాగే అర్హులైన మైనారిటీలకురుణం మంజూరు చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని, దేవాలయానికి ఇచ్చిన భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని విజ్ఞప్తులు వచ్చాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదిదారుల సమస్యలను పరిశీలించి పరిష్కారమయ్యే వాటిని వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించే వాటికి కారణాలు తెలపాలని, పరిష్కార మార్గాలు చూపాలన్నారు. సదరం క్యాంపు 40 శాతంకు పైగా వికలాంగత్వం ఉన్నట్లు ధృవపత్రం ఇస్తేనే వికలాంగుల పింఛనుకు అర్హులని, తిరస్కరణకు గురైన పింఛను మంజూరు దరఖాస్తును తిరిగి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనుటకు పాత ఐడీని రద్దు చేస్తూ కొత్త ఐడీ కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని డీఆర్‌డీవోకు సూచించారు. రేపటి నుండి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల దరఖాస్తులు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఏవో యూనుస్‌కు సూచించారు. ఆస్తి తగాదాలకు సంబంధించి భూ సమస్యల పరిష్కారానికి కోర్టును ఆశ్రయించాలని ఫిర్యాదిదారులకకు సూచించారు. తమ సమస్యలతో పాటు నలుగురికి ఉపయోగపడే సామాజిక సమస్యలు ప్రజావాణి దృష్టికి తేవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు శైలేషన, జయరాజ్, కమలాకర్, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, కేశూరాం, ఆశా కుమారి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

### సంగారెడ్డి జిల్లాలో..

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు నుండి 88 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పెట్టుకున్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించడంపై ఆయా శాఖల అధికారులు దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ఫిర్యాదులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు ఇచ్చి, ఆయా శాఖల అధికారులు అర్జీలను కార్యాలయాల చుట్టూ తిరగకుండా, తమ పరిధిలో పరిష్కరించ గలిగినవి వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కానట్లయితే అందుకు కారణం సంబంధిత అర్జీదారులకు స్పష్టంగా వివరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, వీరారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ తదిర తులు పాల్గొన్నారు.

### సిద్దిపేటలో..

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి భూ సమస్యలు,ఆసరా పెన్షన్లు,డబుల్ బెడ్‌రూం ఇండ్లకు సంబందించి 63 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాధులను సంబందిత అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రహ్మాన్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో అర్జీదారులనుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి



దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

## కొండపోచమ్మను దర్శించుకున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని సోమవారం రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ పద్మారావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు పూజారులు ఆయనకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికి అమ్మవారి శేషవస్త్రాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో ఆలయాలకు మహర్దశ సంతరించుకుందని, కొండపోచమ్మ అమ్మవారి దయ వల్ల కొండపోచమ్మసాగర్ పూర్తిచేసుకున్నామని, రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.

## గురుకుల పాఠశాల వసతి గృహానికి శాశ్వత భవనం

### రూ.కోటి మంజూరు : ఎంపి

**దుబ్బాక, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** దుబ్బాక నియోజకవర్గంలో దుబ్బాక మండలంలోని రామక్కపేట గ్రామంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల వసతి గృహ శాశ్వత భవనం నిర్మిస్తున్నట్లు, దాని నిర్మాణం కొరకు రూ. కోటి నిధులు మంజూరి అయినట్లు మెదక్ ఎంపి, సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం విద్యాక్షేత్రం తీర్చి దిద్దాలనే లక్ష్యంతో సిఎం కేసిఆర్, మంత్రి హరీష్ రావుల కృషితో ముందుకు పోతున్నామని చెప్పారు. సిఎం కేసిఆర్ చదివిన దుబ్బాక పాఠశాలను రాష్ట్రంలోనే మోడల్ పాఠశాలను అద్భుతంగా నిర్మించి ఆదర్శంగా నిలిచామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేజీ టూ పీజీ విద్యను అమలు చేసి రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. దుబ్బాక నియోజకవర్గంలోని రామక్క పేట గ్రామంలో ఉన్న బాలికల గురుకుల పాఠశాలలో ఇది వరకు వసతి గృహం లేకుండే తాత్కాలిక భవనంలో వసతి ఉండేదని, శాశ్వత భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకు పోవడంతో రూ. కోటితో వసతి గృహానికి శాశ్వత భవనం మంజూరి చేసిన మంత్రి హరీష్ రావుకి ఎంపి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ భవనం నూతన హంగులతో నిర్మించడం జరుగుతుందన్నారు.

**మంత్రి హరీష్ రావు, ఎంపి ప్రభాకర్ రెడ్డిలకు కృతజ్ఞతలు**

రామక్కపేటలో బాలికల గురుకుల పాఠశాలకు రూ. కోటితో శాశ్వత వసతి గృహాన్ని మంజూరి చేసినందుకు గాను మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపి, సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డిలకు గ్రామ సర్పంచ్ చింతల పద్మప్రభాకర్, ఎంపిటిసి సంఘం శోభస్వామి, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న మోడీ

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి**

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

దేశ ప్రధానమంత్రి మోడీ కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సద్దిపేట జిల్లా అధ్యక్షుడు తూముకుంట నర్సా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం రోజున టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు సిద్దిపేటలోని ఎస్‌బిఐ బ్యాంకు ముందు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ ర్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నర్సా రెడ్డి మాట్లాడుతూ ప్రధానీ మోడీ ప్రభుత్వ సంస్థలను అంబాని,ఆదానీలకు కట్టబేట్టే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. తన స్నేహితునికి సహాయం చేయాలనే ఉద్దేశంతో మోడీ ఆదానీ గ్రూప్ సంస్థల్లో ఎల్ఐసి,ఎస్‌బిఐ ఇతర ప్రభుత్వ బ్యాంకులను బలవంతంగా పెట్టుబడి పెట్టేలా చేసి 39 కోట్ల ప్రజల ఎల్ఐసి పెట్టుబడి దారుల మూచివల్ ఫండ్‌పై 33060 వేల కోట్ల భారం పడేలా చేశారన్నారు.ఎస్‌బిఐ ,ఇతర బ్యాంకులకు ఆదానీ గ్రూప్ 80వేల కోట్ల రూపాయలు బకాయి పడనుందని,దీనివల్ల 45కోట్ల మంది ఎస్‌బిఐ ఖాతాదారులపై ఈ భారం పడనుం దన్నారు. మోడీ అనాలోచిన నిర్ణయం వల్ల సామాన్యుల నడ్డి విరుడనుందన్నారు.ఈ విషయంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి, జాయింట్ పార్లమెంటరీ కమిటీ జెపిసి ద్వార దర్యప్తు చేసి జాతీయ బ్యాంకులపై బలవంతపు పెట్టుబడుల పెట్టిన ప్రజల రక్షణకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో గంప మహేందర్,బొమ్మల యాదగిరి,చంద్రం,యాదగిరి, ఆంక్షరెడ్డి, సూర్యవర్మ,అంజయ్య, సతీష్,నితిన్, మాల్లారెడ్డి, రవిందన్, శ్రీనివాస్‌గుప్త,ప్రణవి,మల్లేశం,లింగారావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు వందల క్వింటాళ్ల పత్తి దగ్ధం

## రూ.లక్షల్లో నష్టపోయిన రైతులు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాత్రి పగలనక కష్టించి పండించిన పత్తి పంట క్షణాల్లో అగ్నికి ఆహుతైంది. ధరలేక పొలం గట్టు వద్ద దాచుకున్న పత్తి పంట ప్రమాదావశాస్తు కాలపోయిన సంఘటన సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని చినిగేపల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. బాధిత రైతులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... చినిగేపల్లి గ్రామానికి చెందిన శివారెడ్డి, నర్స ప్ప, బసుగొండలు పండించిన పత్తిని పంటకు ధర లేని కారణంగా ముగ్గురు రైతులు తమ పత్తి పంటలను పొలం గట్టు వద్ద భద్రపర్చుకున్నారు. ముగ్గురు రైతులకు చెందిన పత్తికి ప్రమాదావశాస్తు మంటగలు అంటుకోవడంతో ప్రత్యక్షంగా చూసిన రైతులు విషయాన్ని బాధిత రైతులకు, గ్రామస్థులకు, అగ్నిమాపక దళానికి సమాచారం అందించడంతో రైతులు, అగ్నిమాపక అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నా పత్తి పంట కావడంతో బుగ్రుమంటూ కాలిబూడిదయింది. దాచిని 5వందల క్వింటాళ్లలో నాలుగు వందల క్వింటాళ్ల వరకు పూర్తిగా బూడిదవగా మిగిలిని పత్తి నల్లబారిపోవడంతో పత్తిని అమ్ముకునే అవకాశం లేకపోవడంతో పూర్తిగా 5వందల క్లింటాళ్ల పత్తి ఆగ్నిపాలయిందని చెప్పవచ్చు. మార్కెట్‌లో క్వింటాలుకు 8వేల పైచిలుకు ధర పలుకుతుండడాన్ని పరిశీలిస్తే ముగ్గురు రైతులకు 40 లక్షల వరకు నష్టం వాటిలినట్లు తెలుస్తోంది. బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవా ల్సిన అవసరం ఉందని మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు అంటున్నారు. క్వింటాకు 10వేల ధర వస్తే అమ్ముకోవాలని మండలంలోని ఆయా గ్రామాల్లోని రైతులు తాము పండించిన పత్తిని పొలం గట్ల వద్ద దాచుకున్నారు.



దగ్ధమవుతున్న పత్తి



పత్తిని నీళ్లతో ఆర్పుతున్న రైతులు



స్వామి మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ సుభాష్‌గౌడ్

## రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి : ఎస్పీ రోహిణి ప్రియదర్శిని




మాట్లాడుతున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**రామాయంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదాలకు గురైనవారిని వెంటనే ఆసుపత్రులకు తరలించాలని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని సూచించారు. సోమవారం స్థానిక శారద ఫంక్షన్‌హాల్‌లో ఆటో డ్రైవర్లకు, విద్యార్థులకు నిర్వహించిన అవగాహణ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. సాధ్యమైనంతమేర రోడ్డు ప్రమాదాల్లో మృతుల సంఖ్యను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నామని, ఇందుకుగాను ప్రజల సహాకారం ఎంతైనా అవసరమని ఆమె పేర్కొన్నారు. బాధితులను ఆసుపత్రులకు తరలిస్తే అనవసర కేసులను ఎదుర్కోవలసి వస్తుందని చాలామంది భయపడుతుంటారని, పోలీస్ శాఖ తరపున ఎలాంటి ఇబ్బందులుండవని ఎస్పీ స్పష్టం చేశారు. రోడ్డు సేఫ్టీ విభాగం డీఎస్పీ చంద్రభాను మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు పోలీస్‌స్టేషన్ల పరిధిలో గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 20 కంటే ఎక్కువ మంది మృతిచెందారన్నారు. ఈ మేరకు రామాయంపేట, చేగుంట, తూప్రాన్, మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ప్రమాదాల సంఖ్యను తగ్గించడానికిగాను కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఎవరైనా గాయపడితే వెంటనే వారికి ప్రాథమికంగా సపర్యలు నిర్వహించి, సమీపంలోని ఆసుపత్రికి తరలించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈఎంఆర్ఐ డాక్టర్ మధుసూధన్ ప్రమాదాలు జరిగినపుడు సమీపంలో ఉన్న వారు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరించారు. క్షతగాత్రలకు చేసే సపర్యలు, వారికి సకాలంలో ఆసుపత్రికి తరలించే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, స్థానిక సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, రామాయంపేట, నార్సింగి ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## భార్యాభర్తల మధ్య ఘర్షణ

### వృద్ధుడి మృతి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

భార్యాభర్తల మధ్య తగాదా ఆ మృద్ధుడి ప్రాణాన్ని బలితీసుకున్న సంఘటన చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐసుభాష్‌గౌడ్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన దోంతి స్వామి (50), విజమయ్యలకు కుమారుడు కృష్ణ, ఇద్దరు కూతుళ్లు. కృష్ణకు అదే గ్రామానికి చెందిన సునీతతో పది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. రెండు సంవత్సరాల పాటు ఎలాంటి కుటుంబ కలహాలు లేకుండా సంసారం సాఫీగా సాగి పోయింది. గత ఎనిమిది సంవత్సరాలుగా భార్యాభర్తలు తరచూ గొడవ పడుతూ ఉండేవారు. ఇరువురి కుటుంబసభ్యులు, పెద్దల సమక్ష్యంలో పలుమార్లు మందలించినప్పటికి వారిలో ఎలాంటి మార్పు రాలేదు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి మా అక్కతో ఎందుకు గొడవ పడుతున్నావని సునిత తమ్ముడు చేదలు సుభాష్, కృష్ణతో గొడవకు దిగాడు. ఇద్దరు గొడవ పడుతుండగా కృష్ణ తండ్రి దోంతి స్వామి వెళ్లి గొడవను అపడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో కృష్ణ, సుభాష్‌లు కలిసి అతడిని బలంగా నెట్టి వేయడంతో స్వామి సీసీ రహదారిపై పడి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. కుటుంబసభ్యులు మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరిశీలించి అప్పటికే అతను మృతిచెందినట్లు వారు తెలిపారు. తన భర్త మృతికి కారణమైన కృష్ణ,సుభాష్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మృతుని భార్య మిజయమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త :**

మీ భవిష్యత్తు కోసం, తల్లిదండ్రుల కోసం, మీపై ఆధారపడ్డ వారి కోసం ఉన్నత ఉద్యోగ సాధనే లక్ష్యంగా కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. టీఎస్‌పీఎస్సీ గ్రూప్ 2, 3, 4 ఉద్యోగాలకు ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మూడు మాసాల పాటు ఎస్సీ అభ్యర్థులకు ఇచ్చే ఉచిత శిక్షణ ఫౌండేషన్ ప్రారంభించిన అనంతరం జ్యోతిని వెలిగించి, అంబేద్కర్ చిత్రపటానిక పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలైలో జరిగే పోటీల పరీక్షలకు సమయం తక్కువగా ఉన్నందున టీవీ, సినిమాలు, చరవాణిలకు దూరంగా ఉందని ఈ నాలుగున్నర మాసాలు కష్టపడి చదవాలన్నారు. ముందుగా సిలబసన ఏముందో చూసుకొని ఎలా చదవాలో మదిలో ఒక అవగాహనకు రావాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతామన్నారు. ఉన్నత ఉద్యోగమే లక్ష్య సాధనగా అభిరుచి, కోరిక మేరకు స్టడీ సర్కిల్ ఇచ్చే మెటీరియల్‌తో పాటు ఆన్‌లైన్ ద్వారా వివిధ పుస్తకాలను అధ్యయనం చేయాలని, చదువుతో పాటు క్లుప్తంగా నోట్స్ సిద్ధం చేసుకోవాలని, కంబైన్డ్ స్టడీ చేయాలని సూచించారు. మెంటల్ అబిలిటీ, కరెంట్ ఆఫైర్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలని, గత సీఎస్‌సీ సరీక్షల పేపర్లను తిరగేసి క్వశ్చన్ పేపర్ ప్యాటర్న్ ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. నిష్ణాతులైన ఫ్యాకల్టీ చేత వంద మంది అభ్యర్థులకకు మూడు మాసాల పాటు 1500 రూపాయల విలువ గల స్టడీ మెటీరియల్ ఇస్తూ ఒక్క అభ్యర్థికి రూ. 6,750 చొప్పున ప్రభుత్వం స్టైఫండ్ ఇస్తుందని, ఇట్టి చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ప్రతి ఒక్కరూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మీ, ప్రోగ్రామ్ డైరెక్టర్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## కూలిన పురాతన వంతెన



కూలిపోయిన వంతెన దృశ్యం

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి) ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో కూడవెళ్లి వాగు రావడంతో వాగుపై ఉన్న పూరతన రహాదారి వంతెన సోమవారం కూలి పోయింది. ఈ వంతెనపై జమానాలో సంగారెడ్డి నుండి సిద్దిపేట వరకు వావహనాలు నడిచేవని, వంతేన పాతది కావడంతో దాని పక్కనే గతంలో బారిగా నిర్మించిన వంతెనపై ప్రస్తుతం వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయి. పాత వంతెన ప్రమాద స్తాయిని గుర్తించిన భూంపల్లి పోలీసులు పాత వంతేన రహాదారులను ముసి వేయడంతో ఏలాంటి ప్రమాదం జరుగులేదు.

## న్యాల్‌కల్ జాతరకు పోటెత్తిన భక్తులు

### నేడు జాతర అంతర్‌రాష్ట్ర కుస్తీ పోటీలు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్ గ్రామ శివారులో హజ్రత్ పీర్ గైబ్ సాహెబ్ ఖిల్లా జాతర ఉత్సవాలకు ప్రజలు పోటెత్తారు. ఈ నెల 3వ తారీఖు నుంచి 10వ తేదీ వరకు కొనసాగే జారతకు ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు కర్ణాటక ప్రాంతాల నుంచి ప్రజలు పద్దె సంఖ్యలో చేరుకుని దర్గాను దర్శించుకుని జాతరను ఆస్వాదిస్తూ ఉంటారు. జాతరలో భాగంగా ఈ నెల 7వ తేదీన అంతర్‌రాష్ట్ర కుస్తీ పోటీలు యువకుల కేరింతల మధ్య ఉత్సాహంగా జరుగుతూ ఉంటాయి. జాతరలో కుస్తీ పోటీలే హైలెట్‌గా నిలిస్తూ వస్తున్నాయి. మహిమాన్వితం కల్గిన దర్గాను దర్శించుకుని భక్తులు తమ మొక్కుబడులను చెల్లించుకుంటుండంతో దర్గా పరిసరాలను భక్తులతో కిటకిటలాడుతున్నాయి. జాతరలో ఎలాంటి అలజడులు జరుగకుండా ఉత్సవ కమిటి, హద్నూర్ పోలీసులు తగు చర్యలు తీసుకుంటున్నారు.



దర్గాను దర్శించుకుంటున్న భక్తులు

## ఈ నెల 9న ఛలో ఢిల్లీ

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 6 ప్రభతవార్త:** ఈనెల 9వ తేదిన తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయతుల విద్యార్థుల భవిష్యత్తు ఓబీసీ సాధనకై ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 9తేది ఉదయం పది గంటలకు న్యూఢిల్లీలోని కేంద్ర ఓబీసీ మంత్రిని , ఓబీసీ ఛైర్మన్ తెలంగాణరాష్ట్ర ఫేడరేషన్ ఛైర్మన్ జహీరాబాద్ ఎంపీ బిబిపాటిల్‌ను కూడా కలవడం జరుగుతుందన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

## నేరాల అదుపునకు సిసి కెమెరాలు దోహదం

**జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని**

**నిజాంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చల్మెడ, నగరం గ్రామాలలో సోమవారం దాతల సహకారంతో రూ.6,51,532 వ్యయంతో ఏర్పాటు చేసిన 40 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరాల అదుపునకు సీసీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ఆమె చెప్పారు. ప్రయాణికులు రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించి ప్రమాదాల నివారణకు తోడ్పడాన్నారు. గ్రామాలలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డి, రామాయంపేట సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, మండల ఎంపిపి దేశెట్టి సిద్దరాములు, గ్రామ సర్పంచులు నరసింహారెడ్డి, గేమ్‌సింగ్, ఎంపీటీసీ బాల్‌రెడ్డి, నిరామయ వ్యవస్థాపకులు నరేందర్‌రెడ్డి, చైర్మెన్ ఆకుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు బాలమణి**



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**రామాయంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని రామాయంపేట తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని కాట్రియాల, పర్వతాపూర్ గ్రామాలకు చెందిన సుమారు 50 మంది దళితులు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు బాలమణి ఆధ్వర్యంలో తహశీల్దార్ మన్నన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ సొంత ఇల్లులేక ఇబ్బందులు పడుతున్న వాళ్లకు, డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు ఇస్తామంటే నమ్మి టీఆర్ఎస్ పార్టీకి ఓట్లేసారని ఆమె అన్నారు. ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇల్లు లేని నిరుపేదలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తుంటే, ప్రభుత్వ అధికారులు గుడిసెలు తీసివేయాలని ఆదేశాలు జారీ చేయడం అన్యాయం అన్నారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దళితులందరికీ దళితబంధు అందజేయాలని ఆమె డిమాండ్ చేశారు. భూమిలేని నిరుపేదలకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈకార్యక్రమంలో శ్యామల, ప్రకాష్, శేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన ప్రసిద్ధ షేక్ షాబోద్దీన్ దర్గా

**కొల్చారం, ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని షేక్ షాబోద్దీన్ దర్గా ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైంది. ఈ నెల 8న బుధవారం ఉర్సు ఉత్సవాలు జరగనున్నాయి. ఉర్సు ఉత్సవాలకు సార్ ముబారక్ దర్గాతో పాటు, గ్రామంలో వెలసిన ధన్ ముబారక్ దర్గాలను ప్రత్యేకంగా ముస్తాబు చేస్తున్నారు. ఈ సందర్భంగా 8న సాయంత్రం గంధం ఊరేగింపుతో పాటు కవ్వాలి ఉంటుందని నిర్వాహకులు అబ్దుల్ రహమాన్, మహమ్మద్ తెలిపారు. ఉర్సుకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. అలాగే దాతలు భక్తుల కోసం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తా రని తెలిపారు. భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చి మొక్కులు చెల్లించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మత గురువు ఇసాక్, నిర్వాహకులు అబేద, లబ్దుల్ రహమాన్, గ్రామస్తులు జిలాని పాల్గొన్నారు.

## మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడిగా అక్రమ్ నియామకం



అక్రమ్‌కు నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**కొల్చారం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడిగా అక్రమ్ నియమితులయ్యారు. మైనార్టీ విభాగం జిల్లా చైర్మన్ షేక్ మజహర్, రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ. హకీమ్‌ల చేతుల మీదుగా అక్రమ్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, నర్సాపూర్ మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు అజ్మత్ అలీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ ముత్యంగారి గోవర్ధన్, కొల్చారం గ్రామ యూత్ ప్రెసిడెంట్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవం

**హాజరైన ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి**

**నిజాంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో సోమవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లికార్జున స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారని గ్రామం మొత్తం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందన్నారు. అనంతరం నిర్వాహకులు శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ సిద్దరాములు, వైస్ ఎంపీపీ అందె ఇందిరా కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గన్నారం భవాని వెంకట్‌గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ రంగ పద్మ నర్సింలు, రామాయంపేట పిఏసిఎస్ చైర్మెన్ బాదె చంద్రం, మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపిటీసీ బాల్‌రెడ్డి, అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి అండాగా ఉంటా: కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం శాలిపేట గ్రామానికి చెందిన శ్రీజ తండ్రి రమేష్ కొన్ని నెలల క్రితం మృతిచెందాడు. దీంతో తల్లి ఆరోగ్యం క్షీణించి మంచాన పడింది. కుటుంబ పోషణ భారంగా మారడంతో శ్రీజ చదువు మానేసి బీడీలు చుడుతూ కుటుంబాన్ని పోషిస్తుంది. ఈ విషయాన్ని గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా శ్రీజకు ప్రతి నెల ఆర్థిక సహాయాన్ని అందిస్తానని భరోసా కల్పించి, ఉన్నత చదువులకు అవసరమైన ఖర్చు భరిస్తానని మాటిచ్చారు. ఈ క్రమంలో సోమవారం ఫిబ్రవరి నెలకు గాను రూ.5వేల ఆర్థిక సహాయాన్ని పంపించగా వైస్ ఎంపీపీ సత్యనారాయణ శ్రీజకు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదయ్‌కుమార్, పోచయ్య, ముత్యం, రాములు తదితరులు ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రాక

**కొల్చారం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి మంగళవారం కొల్చారం గ్రామానికి రానున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకే 22 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు తదితరులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# 10 నుంచి బిజెపి కార్నర్ మీటింగ్స్

**జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్**



మాట్లాడుతున్న గడ్డం శ్రీనివాస్

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నేతల సూచనల మేరకు ఈ నెల 10 నుండి 25 వరకు శక్తి కేంద్రాల వారిగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ మండలంలోని ప్రతి శక్తి కేంద్రంలో నిర్వహించాలని, ఈ సమావేశాలతో బీజేపీ సత్తా, శక్తి చాటిచెప్పాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పులుపునిచ్చారు. సోమవారం శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్స్‌కు సంబంధించి బీజేపీ శ్రేణులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ ఆకృత్యాలను, ఆగడాలను, వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికి బీజేపీ తగిన పోరాటం చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఆ ప్రభుత్వాన్ని ధీటుగా ఎదుర్కొనేది బీజేపీ ఒక్కటేనని ప్రజలకు స్పష్టంగా అర్థమైందన్నారు. అందుకే కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు బీజేపీ శ్రేణులు విశ్రమించవద్దని, ప్రజాక్షేత్రంలో ప్రజలను అండగా నిలిచి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. అందులోభాగంగానే త్వరలో బీజేపీ ఆధ్వర్యంలో జిల్లాలోని శక్తి కేంద్రాల వారిగా స్ట్రీట్ కార్నర్ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 10వ తేదీన అసెంబ్లీ కేంద్రంలో స్ట్రీట్ కార్నర్ సమావేశాల ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వ హించాలని, కార్యక్రమానికి నియోజకవర్గంలోని బీజేపీ బాధ్యులు హాజరుకావాలని ఆయన సూచించారు.



ఎమ్మెల్యేను సన్మానించిన యాదవ సంఘం నాయకులు

## ఘనంగా శ్రీకేతకి భ్రమరాంబ మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవం

**-హాజరైన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

**కౌడిపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోగల శ్రీకేతకి భ్రమరాంబ మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవం ఆశేష భక్తుల నడుమ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఒగ్గు శేఖర్ బృందం చేత సోమవారం ఘనంగా జరిగింది. కళ్యాణోత్సవానికి నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి హాజరై శ్రీమల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తులను ఉద్దేశించి మాట్లాడుతు కౌడిపల్లి శ్రీమల్లన్నస్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని యాదవ్‌సంఘం సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యేతోపాటు జెడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అలీ, ఆర్యవైశ్య సంఘం, బిఆర్ఎస్ నాయకులు పైడి శ్రీధర్ గుప్తాలకు పూలమాలలు వేసి ఘనంగా శాలువాలతో సన్మానించారు. స్వామి వారి కళ్యాణం తర్వాత ఒగ్గు కళాకారులు గజస్థంభంకు కట్టిన ఇనుపగొలుసు తెంపారు. అనంతరం ప్రత్యేక పూజలతో చేసిన అగ్నిగుండాన్ని భక్తులు తొక్కారు. కార్యక్రమంలో యాదవ్ సంఘం నాయకులు బుర్జుకాడి సాయిలు, బిఆర్ఎస్ నాయకులు పాంద్ర నర్సింగ్‌రావు, మట్ట నీరజ బుచ్చిరెడ్డి, రాందాసుపల్లి మాణిక్యమ్మ, భక్తులు హాజరయ్యారు.

## విద్యా రంగాన్ని విస్మరించిన తెలంగాణ ప్రభుత్వం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యా రంగాన్ని విస్మరించిన తెలంగాణ ప్రభుత్వం తక్కువ నిధులతో(6.57శాతం) అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరుపోతుల జనార్ధన్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2,90,396 కోట్ల మొత్తం బడ్జెట్‌లో కేవలం 19,093 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమన్నారు. గత సంవత్సరం 7.30 శాతం నిధులు కేటాయిస్తే ఈ సంవత్సరం మళ్లీ తగ్గింపు చేయడం సరికాదన్నారు. 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య జిల్లా సమితి తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు.

## ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగ శివ మహాపడిపూజ

**నర్సాపూర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** సోమవారం కౌన్సిలర్ లతరమేశ్ యాదవ్ స్వామి దంపతుల ఆధ్వర్యంలో వైభవంగా ధ్వాదశ జ్యోతిర్లింగ శివ మహాపడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లతరమేశ్‌యాదవ్ స్వామితోపాటు శివదీక్ష స్వాములు శివాలయ పూజారి గురుశివదీక్ష గురుస్వామి వీరప్పగురూజి వేద మంత్రోచ్చరణల మధ్య శివపూజ, అభిషేకం, నమకం, చమకం, మంత్రపుష్పం, పత్రి పూజా, 12 మెట్ల పూజా,హారతి శివపూజలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాజమణిమురళీయాదవ్, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, ఓబిసి జిల్లా అధ్యక్షుడు పాపగారి చిన్న రమేష్‌గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేశ్, కౌన్సిలర్లు రాజేందర్, ఎరుకలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు. శివదీక్షా స్వాములు భజనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఎన్జీవోస్ కాలనీ మొత్తం శివనామా స్మరణతో మారు మ్రోగింది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నరసింహరావునాయక్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు గుండం శంకర్, ప్రేమ్‌కుమార్, నిఖిల్‌గౌడ్, స్వాములు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నర్సాపూర్, ఫిబ్రవరి 6.ప్రభాతవార్త: అసెంబ్లీ సమావేశాల్లో బాగంగా సోమవారం నాడు అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగే విదంగా ఉందని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. ప్రజలకు ఆమోద యోగ్యమైన బడ్జెట్ ను ప్రవేశ పెట్టినందులకు గాను ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావుకు ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



మంత్రి హరీష్‌రావుకు పుష్ప గుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియ జేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



దేవాలయం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మహేష్‌గుప్త

## భగళాముఖి మహోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించిన మహేష్‌గుప్త

**మెదక్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** శివ్వంపేట మండల కేంద్రంలో ఈ నెల 8, 9, 10వ తేదీల్లో జరిగే శ్రీభగళాముఖి దేవాలయం(శక్తిపీఠం) ప్రారంభోత్సవం, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట తదితర పూజల నిర్వహణ ఏర్పాట్లపై జరుగుతున్న పనులను సోమవారం శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త పర్యవేక్షించారు. ఈ మహోత్సవాలకు మూడు రోజుల్లో వివిధ రాష్ట్రాల వేద పండితులతో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తదితర ప్రముఖులు రానున్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ ప్రాంతంలో ఈ శక్తిపీఠం నెలకొల్పడం రాష్ట్రంలోనే చర్చనీయాశంగా మారిందని చెప్పవచ్చు. దేవాలయం శక్తిపీఠం దాదాపుగా పూర్తయ్యింది. రానున్న వారికోసం అన్ని ఏర్పాట్లు కల్పించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు ప్రముఖులకు ఇప్పటికే ఆహ్వానాలు అందించిన విషయం తెలిసిందే. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ మహోత్సవాలను విజయవంతం చేయాలనే తపనతో తన అనుచర వర్గంలో పబ్బా మహేష్‌గుప్త ఇక్కడే మకాం వేశారు. ప్రముఖులకు విడిది, భక్తులకు భోజన వసతి తదితర సౌకర్యాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. భగళాముఖి ట్రస్టు వ్యవస్థాపకులు వెంకటేశ్వరశర్మ, పబ్బా మహేష్‌గుప్త, శివకుమార్‌గౌడ్, సర్పంచి శ్రీనివాస్ గౌడ్‌లు అమ్మవారి ప్రతిష్ట కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారు. ఆదివారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసిన సమయంలో యువ నాయకుడు జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తను సిఎం కేసీఆర్ అభినందించారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**నర్సాపూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలో కల్లుగీతా కార్మికుల నూతన క్యాలెండర్ ను సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు దుర్గప్పగారి అశోక్‌గౌడ్ చేతుల మీదుగా ఈ 2023 నూతన సంవత్సర కల్లుగీతా క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్‌గౌడ్ మాట్లాడుతూ కల్లుగీతా కార్మికుల సమస్యలను కృపితో పరిష్కరిస్తానని తెలిపారు. ఈమేరకు కల్లుగీతా కార్మికులు, గౌడ సంఘం నాయకులు ఐకమత్యంగా ఉండి అన్ని సమస్యలు పరిష్కరించుకుందామని అశోక్‌గౌడ్ సూచించారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రాజాగౌడ్. రెడ్డిపల్లి ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్, యాదాగౌడ్, బిక్షపతిగౌడ్, కెప్టెన్ కృష్ణాగౌడ్,నర్సింలు గౌడ్, పి.శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా అగ్నిగుండాలు, బండ్ల ఊరేగింపు

**నర్సాపూర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగాపూర్‌లోని గంధబేరుండ లక్ష్మినర్సింహ్మాస్వామి జాతర ఉత్సవాలను మూడు రోజులుగా కొనసాగుతున్నాయి. సోమవారం గుమ్మడమ్మ ఆలయం వద్ద ఒగ్గు కళాకారుల ఆధ్వర్యంలో అగ్నిగుండాలు కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. అంతేగాక గుమ్మడమ్మ అమ్మవారికి బండ్లను అలంకరించి ఊరేగించారు. మూడు రోజులుగా ఈ జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామని సర్పంచ్ ఉప్పలపు అశోక్, ఎంపిటీసీ శ్రీనివాస్‌గుప్తలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీలక్ష్మినర్సింహస్వామి జాతర ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. జాతర ఉత్సవాలు, మంగళవారం గుమడమ్మ వద్ద పాచిబండ్లు తిరుగుట, ఒగ్గు కథ తీర్థ ప్రసాద వితరణ, బుధవారం గుట్ట పై నుండి స్వామి వారు పల్లకిలో గ్రామంలోకి తిరిగి వచ్చుట వంటి కార్యక్రమాలతో ఈ జాతర ఉత్సవాలు ముగుస్తామని వారు తెలిపారు. ఈమేరకు పరిసరా గ్రామాల ప్రజలు అదిక సంఖ్యలో హాజరై శ్రీ గంధ భేరుండ లక్ష్మినర్సింహస్వామిని దర్శించుకొని ఆయన కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పలపు అశోక్,ఎంపిటీసీ శ్రీనివాస్ గుప్త, ఉప సర్పంచ్ లక్ష్మయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు వెంకటయ్య, లక్ష్మినర్సయ్య, సాలె నర్సింలు, దండునారాయణ, కంజర్ల ఆంజనేయులు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ బడ్జెట్ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే

**హుస్నాబాద్, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** తెలంగాణ బడ్జెట్ దేశానికే ఆదర్శం అని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు.సోమవారం రోజున అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రవేశ పెట్టిన విషయంపై స్పందించిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అనుకూలమైన బడ్జెట్ కేటాయించారని,ఇది ప్రజా సంక్షేమ బడ్జెట్ అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా బడ్జెట్ కేటాయించారన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి హరీష్‌రావుకు ఎమ్మెల్యే సతీష్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదానీ సంస్థలో పెట్టుబడులపై విచారణ చేపట్టాలి



ఎస్‌బీఐ ఎదుట నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** ఎస్‌బీఐ, ఎల్ఐసీలు ఆదానీ సంస్థలో పెట్టుబడులపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం మెదక్ పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సామాన్యుల కష్టార్జిత పొదుపు ఖర్చుతో తన స్నేహితులకు, ఎంపిక చేసిన బిలియనీర్లకు లబ్ధి చేకూర్చేలా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో దేశం,ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వం ఆదానీ గ్రూప్‌లోని ఎల్ఐసీ, ఎస్‌బీఐ వంటి ప్రభుత్వ సంస్థల అత్యంత ప్రమాదకర లావాదేవీలు, పెట్టుబడులు భారతదేశంలోని పెట్టుబడిదారులను ప్రతికూలంగా ప్రభావితం చేశారని, 29 కోట్లు ఎల్ఐసీ పాలసీహోల్డర్లు, 45 కోట్ల ఎస్‌బీఐ ఖాతాదారులపై ఈ ప్రభావం పడుతుందన్నారు.మోడీ ప్రభుత్వం ఆదానీ గ్రూప్‌లో ఎల్ఐసీ, ఎస్‌బీఐ, ఇతర ప్రభుత్వరంగ బ్యాంకులను బలవంతంగా పెట్టుబడులు పెట్టేలా చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క కార్పొరేట్ సంస్థకు వ్యతిరేకం కాదని, మేము క్రోనీ క్యాపిటలిజానికి వ్యతిరేకమని, ఎంపిక చేసిన బిలియనీర్లకు ప్రయోజనం చేకూర్చేలా నిబంధనలను మార్చే ఆలోచనకు మేము వ్యతిరేకమన్నారు. కోట్లాది మంది భారతీయుల కష్టార్జిత పొదుపును ప్రమాదంలో పడేస్తూ మార్కెట్ విలువనుకోల్పోతున్న కంపెనీల్లో ఎల్ఐసీ, ప్రభుత్వరంగబ్యాంకులు, ఆర్థిక సంస్థలు పెట్టుబడులు పెట్టే అంశంపై పార్లమెంట్‌లో చర్చించాలని అన్నారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ రిపోర్టుపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా జాయింట్ పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు మామిళ్ల ఆంజనేయులు, కిసాన్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండలాల అధ్యక్షులు శ్యాంరెడ్డి, శంకర్, గోవింద్, లింగంగౌడ్, పంజా మహేందర్, రాజలింగం, రమేష్‌గౌడ్, ఆవుల గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఇస్మాయిల్, అహ్మద్, నజీర్, మన్సూర్, తాహెర్, ఆదిల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈహెచ్ఎస్ అమలుకు అసెంబ్లీలో ప్రకటన చేసినందుకు సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు

**-టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్**



మాట్లాడుతున్న దొంత నరేందర్

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** ఈహెచ్ఎస్ అమలుకు అసెంబ్లీలో ప్రకటన చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావులకు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న 1% చందాతో కూడిన నగదు రహిత వైద్య సహాయాన్ని ఏర్పాటు చేయాలని టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మామిల్ల రాజేందర్ కోరిన మీదట 6.50 లక్షల ఉద్యో,ఉపాధ్యాయ, పెన్షనర్ కుటుంబాలకు ఆరోగ్య భద్రతను కల్పిస్తూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడమే కాకుండా ఏటా 700 కోట్ల బడ్జెట్ ను ఈహెచ్ఎస్ అమలు కోసం ప్రభుత్వం నిధులు కేటాయించడం జరుగుతుందని, అదేవిధంగా ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ, సెర్ప్ ఉద్యోగులకు వేతన స్థిరీకరణ ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా ఉద్యోగ, ఉపాధ్యాయ లోకం ఎదురుచూసినప్పటికీ సాధ్యం కానిది సీఎం కేసీఆర్ ఉద్యోగులపై ఉన్న అమితమైన ప్రేమతో ఈహెచ్ఎస్ పథకాన్ని అమలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ వర్గం నిశ్చింతగా ఉద్యోగ సేవలు వినియోగించుకోవచ్చని, అందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మినిక్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సహజ వ్యవసాయ పద్ధతులపై అవగాహన సదస్సు

**నిజాంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ డెవలెప్‌మెంట్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిరామయ్య వ్యవస్థ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాల రైతులకు సహజ వ్యవసాయ పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజమైన పద్దతిలో వ్యవసాయాన్ని ఏ విధంగా సాగు చేయాలో రసాయనిక ఎరువులు వాడకుండా పురాతన పద్దతులు అవలంబించి అధిక ఖర్చు లేకుండా అధిక లాభాలు ఏ విధంగా పొందవచ్చు అని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీధర్‌రెడ్డి, పంజా మహేందర్, రాజ్యం, వెంకటేశం, భూమగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి, మైనార్టీల సంక్షేమాన్ని మరిచిన బడ్జెట్

**-టిపిసిసి నేత మ్యాడం బాలకృష్ణ**

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** ఆర్థిక మంత్రి హరీష్ రావు ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్ 2023-24 బీసీలు, మైనార్టీలను తీవ్ర నిరాశకు గురి చేసిందని టీపీసీసీ ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం బడ్జెట్ పద్దులపై స్పందించారు. బడ్జెట్ రూపకల్పనలు చూస్తుంటే సమాజంలో వెనుకబడిన తరగతులను, అల్ప సంఖ్యాక వర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. 70 శాతం ప్రజలకు రూ.10 వేల కోట్లు కూడా కేటాయించలేదన్నారు. బీసీలకు రూ.6,600 కోట్లు, మైనార్టీలకు రూ.2200 కోట్లు మాత్రమే కేటాయించడం శోచనీయమన్నారు. ఇక రాబడుల విషయానికొస్తే మద్యపానాన్ని మరింత విస్తృతపరిచేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు ఉందన్నారు. మద్యం ధరలను మరింత పెంచి శ్రామిక వర్గాల శ్రమను మరింత దోచుకునేలా ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచే అవకాశాలను బడ్జెట్ వ్యవహారాలు చెబుతున్నాయని విశ్లేశించారు.

## టిపిసిసి డెలిగేట్ సోమన్నగారి రవీందర్‌రెడ్డికి మాతృ వియోగం

**కొల్చారం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** టీపీసీసీ డెలిగేట్ సోమన్నగారి రవీందర్‌రెడ్డికి మాతృవియోగం కలిగింది. కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం హైదరాబాద్‌లో కన్ను మూశారు. కాంగ్రెస్ పార్టీతో పాటు టీఆర్ఎస్, బీజేపీ పార్టీల నేతలు పెద్దఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు. రవీందర్‌రెడ్డి స్వస్థలం కొల్చారం మండలం పైతర గ్రామంలో సోమవారం అంత్యక్రియలు జరిగాయి. భాగ్యమ్మ పార్థీవ దేహానికి టీపీసీసీ అధికార ప్రతినిధి రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతిసురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్, టీఆర్ఎస్, బీజేపీ పార్టీల నేతలు నివాళులర్పించారు.

## శాంతి భద్రతలపైనే దృష్టి : ఎస్ఐ

**మెదక్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** ప్రతిరోజు ప్రధాన రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని శివ్వంపేట ఎస్ఐ రవికాంత్‌రావు అన్నారు. రోడ్డు ప్రమాదాలపై వాహనదారులు, ఆటో డ్రైవర్లకు ఎస్ఐ రవికాంత్‌రావు ఆధ్వర్యంలో స్థానిక పోలీసులతో కలిసి శివ్వంపేటలో అవగాహన కల్పించారు. ప్రమాదాలకు కారకులైన ఆటో డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రవికాంత్‌రావు హెచ్చరించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంతటి వారైన సరే తప్పు చేస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గ్రామాల్లో గొడవలు సృష్టించవద్దని, సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వస్తే తప్పకుండా న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. ప్రజలను తమ బంధువులుగా భావిస్తూ పోలీస్ శాఖ తరపున పూర్తి చట్ట ప్రకారంగా సేవలు అందిస్తామన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

**-డిఈఓ రమేష్‌కుమార్**



తునికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముచ్చటించిన డిఈఓ రమేష్‌కుమార్

**కౌడిపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** 10వ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించటానికిగాను ఇప్పటి నుండి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం తునికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించినారు. ముందుగా కార్యాలయంలోగల పలు రికార్డులను పరిశీలించి, 10వ తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతు 10వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులను పెట్టి రివిజన్ చేసి, విద్యార్థులు పరీక్షల్లో ఏలాంటి మాల్ ప్రాక్టిస్ చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రత్యేక తరగతిలకు ఉపాధ్యాయులు ఏవరైనా గైర్హజరైతే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు శంకరయ్య, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు శుక్రవారం రైలు ప్రమాదానికి గురై మృతి చెందిన అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఏనుటి వెంకటయ్య ఆచూకి సోమవారం తెలవడం జరిగింది. ఈ విషయాన్ని బిజెపి మండల అధ్యక్షుడు అరిగె కృష్ణ ఎమ్మెల్యే రఘునందన్‌రావు దృష్టికి తీసుకెళ్లగా నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్‌తో మాట్లాడి సంబంధిత రైల్వే అధికారులతో, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి త్వరగా పోస్టుమార్టు పూర్తి చేయించి అంబులెన్స్‌లో మృత దేహన్ని స్వగ్రామానికి తరలించేందుకు ఏర్పాటు చేయడం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటయ్య అంత్యక్రియలకు రూ.11 వేల ఆర్థిక సహాయం గ్రామస్తులు అందించారు.

## దళితుల అభివృద్దే ప్రభుత్వా ధ్యేయం

**నంగునూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** దళితుల అభివృద్దే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఏఎంసి చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. సోమవారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం దళిత బంధుకు అధిక శాతం బడ్జెట్ కేటాయించడం సంతోషకరమన్నారు. దళిత బంధు పథకానికి బడ్జెట్ అధికంగా కేటాయించడంతో సిఎం కేసిఆర్, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు.



తిమ్మక్కపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఇప్ప లక్ష్మి తదితరులు

## 'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మీ**

**రాయపోల్, ఫిబ్రవరి 5(ప్రభాతవార్త) :** కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మీపోచయ్య అన్నారు. సోమవారం రాయపోల్ మండలం తిమ్మక్కపల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు పథకాన్ని సర్పంచ్ నిర్మలరాజిరెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆనంతరం కంటి పరీక్షలు చేయించుకున్న వారికి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వార్డు సభ్యులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మతంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. సోమవారం రోజున పట్టణంలోని 14వ వార్డులో వార్డు కౌన్సిలర్ భూక్య సరోజనతో కలిసి వార్డులో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుంకె రాజమల్లయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణకే 'కంటి వెలుగు'

**-మున్సిపల్ చైర్మన్ ఎన్.సి.రాజమౌళి**



కంటి పరీక్షలు చేయించుకుంటున్న మున్సిపల్ కమిషనర్ విద్యాధర్

**గజ్వేల్, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** అంధత్వ నివారణకే ప్రభుత్వం కంటివెలుగు నిర్వహిస్తుందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి.రాజమౌళి, కమిషనర్ ఎస్.విద్యాధర్‌లు పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఐఓసి కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆలోచనతో రానున్న రోజుల్లో కంటికి సంబంధించిన సమస్యలు ఉండవన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకియొద్దీన్, స్థానిక కౌన్సిలర్లు బొగ్గుల చందు, బాలమణి, కో-ఆప్షన్ సభ్యులు ఉమర్, మున్సిపల్ మేనేజర్ బాలకిషన్, సిఓ సరిత, ఇంజనీరింగ్ శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మూడు కాదు రూ. ఐదు లక్షలు ఇవ్వాలి

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్**

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** పెరిగిన సిమెంట్,స్టీల్ ధరలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో పేదల ఇండ్ల నిర్మాణానికి 3లక్షలు కేటాయించే విషయంలో ప్రభుత్వం పునరాలోన చేసి ఐదు లక్షలకు పెంచాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ డిమాండ్‌చేశారు. సోమవారం హుస్నాబాద్ మండలంలోని నాగారం గ్రామంలో సిపిఐ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు గడుస్తున్నా పేదలకు సొంతిటి కళ నెర వేరలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిలువ నీడలేని అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూంతోపాటు ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, గ్రామశాఖ కార్యదర్శి కిష్టయ్య, సహాయ కార్యదర్శి కిష్టయ్య, నాయకులు రవిందర్, రాములు, రాజయ్య, సాగర్, శ్రీకాంత్, సమ్మయ్య, అనిత, సారయ్య, ఎల్లయ్య, కట్టవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పారిశ్రామికవేత్తకు జాతీయ అవార్డు




ఎంపిక పత్రాన్ని అందిస్తున్న జాతీయ అధ్యక్షుడు

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** శక్తి డెయిరీ టెక్నీకల్ డైరెక్టర్ జనగామ రాజేందర్‌రావును ఉత్తమ పారిశ్రామికవేత్త(బెస్ట్ ఎంటర్ప్రిన్యుయర్) జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ తెలిపారు. సోమవారం రోజున హైదరాబాద్‌లోని జాతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాజేందర్‌కు ఎంపిక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌతమ్, రాష్ట్ర కమిటి మెంబర్ ముక్కెర సంపత్‌కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపునకు కృషి చేయాలి : ఎన్‌ఎన్‌చారి

**దుబ్బాక, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రానున్న శాసనసభ ఎన్నికల్లో తిరిగి దుబ్బాక గడ్డపై బిజెపి జెండా ఎగిరేలా కార్యకర్తలు కృషిచేయాలని అసెంబ్లీ కన్వీనర్ ఎన్‌ఎన్ చారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రామాలయ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశానికి మండల అధ్యక్షుడు దేవరాజు అధ్యక్షతవహించగా ముఖ్యఅతిధిగా హాజరైన చారి మాట్లాడుతూ ఈ నెల 14న ప్రారంభమయ్యే శక్తి కేంద్రాల వారిగా జరిగే స్ట్రీట్ కార్నర్ సభ లో ఎమ్మెల్యే రఘునందన్‌రావు పాల్గొంటారని, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రోశయ్య, మండల ప్రధాన కార్య దర్శి యాదగిరి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, స్వామి, అరుణ్, లింగం పాల్గొన్నారు.

## మీ కోసమే శిబిరాలు పెట్టాం..కంటికి వెలుగులు తెచ్చుకోండి

**అక్కన్నపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** మీ నయానాలలో కాంతులు విరజిమ్మాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో కంటివెలుగు శిబిరాలను నెలకొల్పారని, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో మండలంలోని నందారం గ్రామంలో కంటి వెలుగుకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగాల ఎల్లయ్య, ఎంపిటిసి లింగాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి భీలునాయక్‌తో పాటు వైద్యాధికారులు పాల్గొన్నారు.

# అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలి

**బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్**



ధర్నాచేస్తున్నవారిని అదుపులోకితీసుకుంటున్న పోలీసులు

**గజ్వేల్, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని సిద్దిపేట జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయం ముందు బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో డబుల్ బెడ్‌రూం ఇళ్ళ కేటాయింపులో బిఆర్‌ఎస్ నాయకుల చేతివాటం ఉందన్నారు. అసలైన పేదలకు ఇళ్ళు కేటాయించకుండా తన అనుకున్నవారికే డబుల్ బెడ్‌రూం ఇళ్ళ జాబితా వేశారన్నారు. 2014లో సిఎం కెసిఆర్ ప్రమాణస్వీకారం చేసిన మరుసటి రోజు గజ్వేల్‌లో ఏర్పాటుచేసిన బహిరంగసభలో పట్టణానికి 5వేల డబుల్ బెడ్ రూం ఇళ్ళను నిర్మించి ఇస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. గజ్వేల్ పట్టణంలో పెండింగ్‌లో ఉన్న ఇందిరాపార్కు నుండి కోటమైసమ్మ వరకు రోడ్డు, కాటన్ మార్కెట్, నిధుల కొరతతో ఆగిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ బాలకృష్ణకు వినతి పత్రం అందించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు బిజెపి నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కో-కన్వీనర్ మహేష్, గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, బిజెపి పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు పెండ్యాల శ్రీనివాస్, పంజాల వెంకట్, ఉపాధ్యక్షులు మైస విజయ్, రమాకాంత్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు శేఖర్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు మర్కంటి ఏగొండ, బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు ఆర్‌కె.యాదవ్, నాయకులు ఆనంద్, అనిత్, రోహిత్ పాల్గొన్నారు.

# గిరిజనులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి వినోద్‌కుమార్**



మాట్లాడుతున్న వినోద్‌కుమార్

**అక్కన్నపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** గిరిజనులను అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్‌పల్లి వినోదకుమార్ అన్నారు. సోమవారం అక్కన్నపేట మండలం చౌడుతండాలో శ్రీసంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని గిరిజన నాయకుడు ధరావత్ తిరుపతినాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోగ్ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గిరిజనులతో కలసి సాంప్రదాయ నృత్యాలు చేసి బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వినోద్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా గిరిజనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 10శాతం రిజర్వేషన్‌తోపాటు తండాలను సైతం గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన విషయాన్ని గుర్తు చేశారు. శ్రీసంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గిరిజనులు అందరూ సేవాలాల్ చూపిన మార్గంలో నడలావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సీతారాం నాయక్, రాష్ట్ర నాయకులు రూప్‌సింగ్, బిఆర్‌ఎస్ యువనేత వొడితల ఇంద్రనీల్, అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మీబీలునాయక్, జడ్పిటిసి భూక్యమంగ శ్రీనివాస్, హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానససుభాష్ తదితరులు పాల్గొన్నారు.



5కె రన్ ప్రారంభిస్తున్న హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్

## రన్నింగ్‌తో మానసిక ఉల్లాసం : సిఐ

**అక్కన్నపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** ప్రతీ రోజు రన్నింగ్ చేయడం వల్ల శరీరానికి మానసిక ఉల్లాసంతో పాటు శరీరం దృడంగా తయారవుతుందని హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్ అన్నారు. సోమవారం మండలంలోని కట్కూర్ గ్రామంలో కట్కూర్, దుబ్బతండా, చాపతండా గ్రామ పంచాయతీలు, విద్యావంతుల వేదిక కట్కూర్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నుండి దుబ్బతండా ఎక్స్‌రోడ్డు వరకు తిరిగి పాఠశాల వరకు ఐదు కిలో మీటర్ల పరుగుపదెం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సీఐ కిరణ్ జెండా ఊపి రన్ ప్రారంభించారు. అనంతరం విజేతలకు అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్‌తో కలసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు జిల్లల అశోక్‌రెడ్డి, మాలోతు రాజు నాయక్, శ్రీనివాస్, ఎంపిటిసి భూపతి సుదేష్ణ, పంజా రాజమల్లు, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటనర్సయ్య, భూక్య తిరుపతినాయక్, ఆయా గ్రామాల వార్డు సభ్యులు, విద్యావంతుల వేదిక సభ్యులు కేసిరెడ్డి శశికళ, భూపతి ముకుందరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిసి సేవారత్న గ్రహీతకు సన్మానం

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజుకు ఇటీవల బిసి సేవారత్న అవార్డు రావడంతో సోమవారం బిజెవైఎం మండల అధ్యక్షుడు గుర్రం శ్రీధర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదేవ్‌పూర్ మండలానికి చెందిన పలువురికి బిసి సేవారత్న అవార్డులు రావడం హర్షించదగ్గ విషయమని, రాగుల రాజు మండల వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్‌ల ఐక్యతకు కృషిచేస్తూ వారి సమస్యల పరిష్కారానికై శ్రమిస్తున్నారని తెలిపారు. అలాంటి వ్యక్తికి ఈ అవార్డు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు కోదండం శ్రీనివాస్‌రెడ్డి, బిజెవైఎం ఉపాధ్యక్షుడు భీమరి గణేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు వెంకటేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు కొంతం సుధాకర్, ప్రధాన కార్యదర్శి చంద స్వామి, నాయకులు యాదగిరి, తీగుళ్ళ సందీప్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, నర్ర రాజ్‌కుమార్, నర్ర నర్సింలుముదిరాజ్‌లు పాల్గొన్నారు.



రాగుల రాజును సన్మానిస్తున్న బిజెపి నాయకులు



చాట్లపల్లి గ్రామంలో విచారణ చేపడుతున్న ఎంపిడిఓ, రూరల్ సిఐ

## భూ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా

**-ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ**

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** దళితులు, గ్రామస్థుల మధ్య నెలకొన్న భూ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు జగదేవ్‌పూర్ ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో నెలకొన్న భూ సమస్యపై గ్రామానికి వెళ్ళి విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థులు గ్రామంలో బెస్‌షెల్టర్ నిర్మించాలని ఆదివారం ధర్నా నిర్వహించడంతో గ్రామానికి చెందిన దళితులు బస్‌షెల్టర్ నిర్మించాలన్న స్థలంలో రాత్రికి రాత్రే అంబేద్కర్ విగ్రహాన్ని తీసుకొచ్చి పెట్టారని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తాము గజ్వేల్ రూరల్ సిఐ రాజశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ రఘువీరారెడ్డి, జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణమూర్తి, పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకొని విచారణ చేసినట్లు తెలిపారు. అట్టి స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని గ్రామస్థులకు, దళితులకు సూచించారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.

**అంబేద్కర్ అందరివాడు : కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు బాలకిషన్**

బాబాసాహెబ్ అంబేద్కర్ దళితుల వాడు కాదని అన్నివర్గాల వారికి చెందిన వాడని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ అన్నారు. సోమవారం చాట్లపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భవనం నిర్మాణంకోసం దళితులు చేస్తున్న దీక్షకు మద్దతు పలికారు. 15 సంవత్సరాల క్రితమే దళితులకు అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు గత పాలకులు స్థలం కేటాయించారని అట్టి స్థలంలో గ్రామానికి చెందిన దళితులు భవనం నిర్మించుకోవడానికి ప్రయత్నిస్తుండగా కొందరు వ్యక్తులు రాజకీయ స్వార్థంలో దళితులకు చెందాల్సిన భూమి చెందకుండా చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ వచ్చిన తర్వాత దళితులకు ఇచ్చిన భూములలో స్మశానవాటికలు, డంపింగ్‌షెడ్, పల్లె ప్రకృతివనాలు, ఫంక్షన్‌హాల్‌ల పేరుతో భూములు లాక్కుంటున్నారని, అలాగే చాట్లపల్లి గ్రామంలో దళితులు అంబేద్కర్ భవనం నిర్మించుకుందామనుకున్న కొద్దిపాటి స్థలాన్ని లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## నాగారంలో జిల్లా కార్యవర్గ సమావేశం

**నాగారం ఫిబ్రవరి6, ప్రభాతవార్త :**

బిజెపి అధికారంలోకి వస్తుందని జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో మేడ్చల్ రూరల్ జిల్లా కార్యవర్గ సమావేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు బుద్ధవరం వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపి చాడ సురేష్ రెడినడ, రాష్ట్ర కార్యదర్శి మాధవి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్ రెడ్డి హాజరై బిజెపి కార్యచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, నాయకుడు బైరెడ్డి మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, నక్క కిషోర్ గౌడ్, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, సూర్యశేఖర్‌రెడ్డి, రాకేష్‌గౌడ్, నరసింహ గౌడ్, జూపల్లి నరసింహ, మారెష్, శ్రీరాములు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఇతర పార్టీ నాయకులు బిజెపి తీర్థ పుచ్చుకున్నారు. రాంపల్లి మాజీ ఎంపిటిసి మునిగంటి నారాయణ, నాగారం మాజీ ఎంపిటిసి చం ద్ర యాదవ్, జంగారెడ్డి బిజెపిలో చేరారు.

# బిఆర్‌ఎస్ పార్టీని ఇంటికే పరిమితం చేయాలి

**జిల్లా అధికార ప్రతినిధి నందన్‌గౌడ్**



మాట్లాడుతున్న నందన్‌గౌడ్

**వర్గల్, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** ధరణి పోర్టల్ తీసుకురావడం వల్ల భూములు కోల్పోయిన రైతుల చావుకు కారణమైన బిఆర్‌ఎస్ పార్టీని ఇంటికే పరిమితం చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నందన్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం వర్గల్ మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బిజెపి మండల కార్యవర్గ సమావేశాన్ని మండల అధ్యక్షుడు శ్రీరాం శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నందన్‌గౌడ్ మాట్లాడుతూ బూత్ కమిటీల సంస్థాగత నిర్మాణం, వర్గల్ మండల సమస్యలు, అక్రమంగా డబుల్‌బెడ్‌రూంల తరలింపు తదితర వాటిపై చర్చించారు. రానున్న రోజుల్లో జరగనున్న శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్‌ల గురించి చర్చించి వర్గల్ మండలంలో 15 నుండి 20 మీటింగ్‌లు టార్గెట్‌గా పెట్టుకొని కార్యక్రమాలు చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఫుల్ టైమర్ బుర్ర మహేష్, అసెంబ్లీ కో-కన్వీనర్ ఎల్కంటి సురేష్, బిజెపి సీనియర్ నాయకులు పాండుగౌడ్, సిద్దిపేట జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడు దార యాదగిరి, జిల్లా బిజెవైఎం కార్యవర్గ సభ్యుడు మఠం మహిపాల్‌యాదవ్, యువమోర్చా మండల అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు కాయితి రాజు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు ఉప్పరి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, సీనియర్ నాయకులు కిచ్చుగారి పాండు, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్రవల్లి మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన బడ్జెట్

**-ఎంఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్**

**గజ్వేల్, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా రూ.2 లక్షల 90వేల కోట్ల బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రవేశపెట్టడం గర్వకారణమని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ మార్కెట్‌లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేవిధంగా బడ్జెట్‌లో కేటాయింపులు జరిపారన్నారు. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రుణమాఫీకి పూర్తి నిధులు ఇచ్చారని, రైతుబంధు, బీమా పథకాలకు గత సంవత్సరం కంటే ఎక్కువ నిధులు కేటాయించారన్నారు. ప్రజల మీద ఖర్చుల భారం తగ్గించేవిధంగా ప్రభుత్వ విద్య, వైద్య రంగాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించారన్నారు. మరోసారి ప్రభుత్వం మానవతను చాటుకుందని తెలిపారు. ఎంతో కాలంగా ఎదిరిచూస్తున్న సొంత జాగలో ఇల్లు నిర్మాణానికి బడ్జెట్‌లో కేటాయింపులు జరిపి కొద్దిరోజుల్లోనే ప్రభుత్వం మార్గదర్శకాలను రూపొందించనుందన్నారు. అదేవిధంగా పల్లె ప్రగతి, పట్టణ ప్రగతితో పాటు గ్రామాలు, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్‌లో పెద్దపీట వేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. మరోసారి బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## పేదల సంక్షేమమే సిఎం కెసిఆర్ ధ్యేయం

**-ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి**

**గజ్వేల్, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** పేదల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యమని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా ఉందని, పేదల సంక్షేమం కోసం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. అనతికాలంలోనే సిఎం కెసిఆర్ ముందుచూపుతో రాష్ట్రంను ఆర్థికంగా దేశంలో ముందువరుసలో ఉంచినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆచరిస్తున్న అనేక విధివిధానాలు దేశంలో అనుసరించే గొప్పస్థాయికి ఎదగడం శుభపరిణామమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం సహకరించకున్నా ఆర్థిక మాంద్యంలాంటి విపత్తులను ఎదుర్కొని రాష్ట్రాన్ని అన్ని హంగులలో అభివృద్ధి చేశారన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందువరుసలో ఉందని పేర్కొన్నారు.

## జాల శ్రీనివాస్‌ను ఆదుకుంటాం : మంజులారెడ్డి

**హుస్నాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గ మాలమహానాడు మీడియాసెల్ ఇంచార్జి జాల శ్రీనివాస్ అనారోగ్యానికిగురై కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జాల శ్రీనివాస్‌ను సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఆసుపత్రిలోని వైద్యాధికారులతో మాట్లాడి జాల శ్రీనివాస్ ఆరోగ్యపరిస్థితిపై సమాచారం తెలుసుకుని ఖర్చు విషయంలో తాము అండగా ఉంటానని చెప్పి కరీంగనర్, సిద్దిపేట వైద్యఆరోగ్యశాఖ అధికారులను సంప్రదించి వైద్యులకు పైసల విషయంలో భరోసా ఇస్తూ అతనివద్ద ఎలాంటి ఫీజులను తీసుకోకుండా వారించింది. పరామర్శించిన వారిలో డిడబ్ల్యూజెఎస్ హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షుడు బొడుమల్ల సంపత్, మంజులక్క యువసేన సభ్యులు ఏగూరి రవిందర్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, శేఖర్ తదితరులు ఉన్నారు.

## జీపీ పాదయాత్రను జయప్రదం చేయాలి

**నంగునూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్(సిఐటియూ)ఆధ్వర్యంలో ఈ నెల 12న పాలకుర్తి నుండి ప్రారంభమై ఇందిరాపార్క్ వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని కార్మికులకు మండల గ్రామ పంచాయతీ యూనియన్ సంఘం నాయకులు దేవులపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర విజయయవంతం కోసం సోమవారం నంగునూరులో కార్మికులు విరాళాలు సేకరించారు. ఈ యాత్రకు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు బాల్‌నర్సయ్య, కళవ్వ, పోచవ్వ, నర్సింహులు, కనుకవ్వ, భాగ్యవ్వ, సౌజన్య, దేవవ్వ, సత్తయ్య, పర్శరాములు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళితులు ఆర్థికంగా ఎదిగేందుకే దళితబంధు

**హుస్నాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** దళితులు ఆర్థికంగా ఎదిగేందుకే సిఎం కేసీఆర్ దళితబంధుకు శ్రీకారం చుట్టారని బిఆర్‌ఎస్ యువనేత వొడితల ఇంద్రనీల్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లో దళిత బంధు కార్యక్రమంలో ద్వార సిరిసిల్ల మైసమ్మ అక్షయ గ్రాండ్ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేసుకోగా ఈ రెస్టారెంట్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్‌తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తూ అంబేద్కర్ ఆశయాలను అమలుచేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కౌన్సిలర్ బొజ్జ హరీష్, బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అన్వర్‌తో పాటు బిఆర్‌ఎస్ విద్యార్థి, యువజన విభాగం నాయకులు సూరంపల్లి పర్శరామ్, క్రాంతికుమార్, చిరంజీవి, కూతాటి విజయ్‌భాస్కర్, సిరిసిల్ల సతీష్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ దేశానికే ఆదర్శం

**-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలను కలుపుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ఉందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీలో మంత్రి హరీష్‌రావు ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్ అన్ని ప్రాంతాల ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేసే విధంగా ఉందన్నారు. పేదరిక నిర్మూలనే సిఎం కెసిఆర్ సంకల్పమని, గ్రామీణ ప్రాంతాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. విద్య, వైద్యం, ఇరిగేషన్‌తోపాటు అన్ని సంక్షేమ రంగాలకు బడ్జెట్‌లో పెద్దపీట వేశారన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందిందని, దేశ జిడిపిలో తెలంగాణ రాష్ట్రం యొక్క భాగస్వామ్యం 4.9 శాతం కావడం గర్వకారణమన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ భారతదేశానికి ఆదర్శమన్నారు. ఈ బడ్జెట్‌లో సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలకు భారీ నిధులను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**బెజ్జంకి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న వారి జీతాలను రూ వెయ్యి నుండి మూడు వేలకు పెంచిన నేపథ్యంలో సోమవారం రోజున బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి భూలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు భారతవ్వతో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ,ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, శాసనసభ్యులు రసమయి బాలకిషన్ చిత్ర పటాలకి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మి, కార్యదర్శి సారవ్వ, అయిలవ్వ, లక్ష్మి, కనుకవ్వ, నిర్మల, ఈశ్వరి, అంతవ్వ, పోశవ్వ, గౌరవ్వ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సంఘటితం అయితేనే భవిత

**-రైతు ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు రాంరెడ్డి**

**తోగుట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** రైతులు సంఘటితం అయితేనే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని తోగుట రైతు ఉత్పత్తి దారుల సంస్థ (ఎఫ్‌పిసి)అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం రోజున మండలంలోని రాంపూర్ మఠనానంద శారధా క్షేత్రంలో సంస్థ సభ్యులు, రైతులతో కలసి ఏకలవ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చాలా వర్గాలకు యూనియన్లు ఏర్పడి కష్ట, నష్టాలు అధిగమించి అభివృద్ధి చెందుతున్నారని గుర్తుచేశారు. అలాగే రైతులు కూడా ఒక యూనియన్‌గా ఏర్పడి ప్రభుత్వం, బ్యాంకుల సహకారంతో వారి సమస్యలను తీర్చుకుంటూ అభివృద్దికి బాటలు వేసుకోవాలంటే ఎఫ్‌పిసి ద్వార మాత్రమే జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమానికి మంత్రి హరీష్‌రావు కృషి చేస్తున్నారని, రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు సిద్దిపేటకు ఆయిల్‌ఫామ్‌ని సిద్దిపేటకు తీసుకొచ్చిన విషయాన్ని గర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్, నాపురి రైతు సేవా చైర్మెన్ జక్కుల తరుపతి, జిల్లా కోఆర్డినేటర్ సంతోష్‌నాయక్, ఎస్‌బిఐ బ్యాంక్ మేజేజరు పణి కుమార్, మండల వ్యవసాయశాఖ అధికారి మోహన్, కొమురవెల్లి ఎఫ్‌సిపి చైర్మెన్, రాజ్యలక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పత్కుల లీలాదేవి, బొడ్డు నర్సింహులు, సీనియర్ నాయకులు ఆంజనేయులు, మల్లేశం, రాములు, పర్శ రాములు, స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



శంశల్లాపూర్‌లో పాత పంటల జాతరను స్వాగతం పలుకుతున్న మహిళా రైతుల దృశ్యం

## శంశల్లాపూర్‌కు చేరుకున్న పాత పంటల జాతర

### స్వాగతం పలికిన మహిళా రైతులు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** డక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డిడిఎస్) వారు నిర్వహిస్తున్న పాత పంటల జాతర సోమవారం మండలంలోని శంశల్లాపూర్ గ్రామానికి చేరుకుంది. అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లను మహిళా రైతులు కోలాటం ఆడుతూ, ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ జాతరను గ్రామంలోని ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలోని పురవీధుల గుండా అందంగా ముస్తాబు చేసిన ఎడ్ల బండ్లతో జాతర నిర్వాహకులు, గ్రామ రైతులతో కలిసి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు పాత పంటల సాగుతో కలిగే లాభాలపై అవగాహన కల్పించారు.

**8న న్యాల్‌కల్‌లో సమావేశం**

పాత పంటల జాతర ఈ నెల 8వ తారీఖున మండల కేంద్రమైన న్యాల్‌కల్‌కు చేరుకుంటుందని డిడిఎస్ డైరెక్టర్ సతీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో నిర్వహించే సమావేశానికి డిడిఎస్ బాధ్యులు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 11న ఝరాసంగం మండలంలోని మాచ్‌నూర్ గ్రామంలో పాత పంటల జాతర ముగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు సతీష్ పేర్కొన్నారు.

## కుప్పానగర్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం



కుప్పానగర్‌లో కంటి వెలుగును ప్రారంభిస్తున్న సర్పంచ్ లక్ష్మీబాయి దృశ్యం

**ఝరాసంగం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మండలంలోని కుప్పానగర్ గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ లక్ష్మీబాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ కండ్లను పరీక్షించుకోవాలని సూచించారు. కారర్యక్రమంలో వైద్యులు మధులత, అప్రోమెట్రిస్ట్ రమేశ్, ఉప సర్పంచ్ రవి, ఎంపిటిసి సభ్యులు శంకరమ్మ, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు చంద్రశేఖర్, రాంపూర్ మాణెప్ప, నాగమణి, నర్సమ్మ, కేశన్న, నిర్మలమ్మ, గ్రామస్థులు మఠం రాజ్‌కుమార్, క్రిష్ట, దౌలన్న, బాల్‌రాజ్, సతీష్‌స్వామి, హాజీ బేగం, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బూతు స్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేద్దాం

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకుల దృశ్యం

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** భారతీ జనతా పార్టీనీ బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన అవసరం ప్రతి కార్యకర్తపై ఉందని భారతీయ జనతా పార్టీ ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, సంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పి సుధీర్‌కుమార్, అసెంబ్లి కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఏక్‌నాథ్‌పాటిల్‌లు అన్నారు. సోమవారం మండల పార్టీ అధ్యక్షులు ఏక్‌నాథ్ పాటిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. వచ్చే శాసన సభ ఎన్నికల్లో తెలంగాణలో పార్టీని అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా కృషి చేయాలన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సుధీర్ బండారి, మల్లేశ్ గంగ్వార్, ప్రభాకర్‌చారి, గోపాల్, ధన్‌రాజ్ వడ్డీ, ఈరన్న ఈదులపల్లి, శ్రీనివాస్‌రెడ్డి, సాయి పాటిల్, సంతోష్ పాటిల్, అరుణ్‌గౌడ్, శివ, ప్రతాప్‌రెడ్డి, బీమ్ ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిని దిగ్బందించిన ఉమ్మడి మండల ప్రజలు

### -భారీగా మోహరించిన పోలీసులు
### -దిగివచ్చిన టోల్ ప్లాజా యాజమాన్యం

**పుల్కల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** చౌటకూరు మండల పరిధిలోని తాడుబాన్ పల్లి గ్రామ శివారులోని టోల్ ప్లాజా వద్ద ఉమ్మడి పుల్కల్ మండల ప్రజలు చేసిన ఆందోళనకు టోల్ ప్లాజా యాజమాన్యం దిగివచ్చింది. టోల్ ప్లాజా వద్ద ఉమ్మడి పుల్కల్ మండల ప్రజలు ధర్నాకు దిగారు. ప్రజలు ఆందోళన చేయనున్నట్లు ముందస్తుగానే ప్రకటించి ఉండటంతో పోలీసులు భారీగా మోహరించారు. ఉమ్మడి పుల్కల్ మండల ప్రజలు జాతీయ రహదారిపై భైఠాయించడంతో అటుగా వెళ్లే వాహనాలు ఎక్కడివి అక్కడే ఆగిపోయాయి. మూడు గంటలకు పైగా ప్రజలు ధర్నా చేయడంతో కిలో మీటర్ల మేర వాహనాలు ఆగిపోవడంతో వాహన చోదకులు అవస్థలు పడాల్సి వచ్చింది. పోలీసుల సమక్షంలో టోల్ ప్లాజా యాజమాన్యం ప్రజలతో జరిపిన చర్చలు ఫలించాయి. టోల్ ప్లాజా నుంచి 20 కిలో మీటర్ల దూరంలో గల గ్రామాల ప్రజల వాహనాలకు రుసుమలు వసూలు చేయరాదని, సుల్తాన్‌పూర్, తార్ధన్‌పల్లి, న్యూ ఉన్యానపూర్ వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలను నిర్మించాలని, సుల్తాన్ పూర్ నుంచి శివంపేట వరకు సర్వీసు రోడ్డును ఏర్పాటు చేయాలని ప్రజలు చేసిన డిమాండ్‌కు యాజమన్యం తమ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి వారం రోజుల్లో సమస్యలు పరిష్కారం అయ్యేలా చేస్తామని హామి చేశారు.



జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న ఉమ్మడి పుల్కల్ మండల ప్రజలు



హాత్ సే హాత్ జోడో పాదయాత్ర దృశ్యం



కార్యకర్తలతో మాట్లాడుతున్న కాటా శ్రీనివాస్ గౌడ్



బేగంపేట్ తండాలో హాత్‌సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



కాంగ్రెస్ పార్టీ జండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జయరెడ్డి

**సదాశివపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తూర్పు జయరెడ్డి మండిపడ్డారు. సోమవారం మండల పరిధిలోని ఎల్లారం గ్రామంలో హాత్ సె హాత్ జోడో పాదయాత్రను కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడీల రాంరెడ్డితో కలిసి ప్రారంభించి ప్రభుత్వ వ్యతిరేకత విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకు లక్ష రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయినా ఇంత వరకు అతి గతీ లేదన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు కట్టిపస్తామని ఇవ్వకుండా లబ్దిదారులకు మోసం చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం అని తెలంగాణ వచ్చాక నోటిఫికేషన్లకే పరిమితం అయ్యారని విమర్శించారు. దరణి పోర్టర్‌లో తప్పులు, ఉద్యోగాలకు జీతాల చెల్లింపులో ఆలస్యం చూస్తేనే ప్రభుత్వం ఎంత అప్పుల ఊబిలో కూరుకు పోయిందో అర్థమవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండ గడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి తమ సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మగ్దూమ్‌పటేల్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన్న, సర్పంచులు భూపాల్‌రెడ్డి, నర్సిములు, గంగన్న, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్ సుగుణమ్మ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ అశిరెడ్డి, నాయకులు రవి చారి, చింటూగౌడ్, మల్లయ్య, మాధవ్, సంగమేశ్వర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్

**గుమ్మడిదల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం రాంరెడ్డిబావి గ్రామం నుండి సోమవారం నాడు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ "హాత్ సే హాత్ జోడో" పాదయాత్రకు ప్రారంభించారు. ప్రతి ఇంటింటికి, గడప గడపకు తిరుగుతూ వారి క్షేమ సమాచారం తెలుసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అరాచకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాహుల్ గాంధీ "భారత్ జోడో యాత్ర" మహోన్నత ఉద్దేశ్యాలను మరింతగా జన సామాన్యంలోకి తీసుకువెళ్లడానికి బిజెపి, బిఆర్ఎస్ అరాచక పాలనను ప్రజాక్షేత్రంలో ఎండగ్గడానిక చేసిన మహోన్నత కర్యాక్రమానికి ప్రేరణగా పార్టీ ఆదేశాల మేరకు పాదయాత్ర కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేస్తున్న అరాచకాలను ప్రజలకు తెలియజేసి తెలంగాణకు పట్టిన బ్రస్టును తొలగించి ఇందిరమ్మ కళలు కాన్న రాజ్యం త్వరలో వస్తుందని అన్నారు. గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొని కాలినడకన పాదయాత్ర చేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మద్దివీరారెడ్డి, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, ప్రతాపరెడ్డి, ఎంపిటీసీలు సురభి నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, పడమటి మహిపాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కార్యకర్తలు నియోజకవర్గం కార్పొరేషన్, మున్సిపల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు, యూత్ కాంగ్రెస్, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బేగంపేట్ తండా నుంచి హాత్ సే మాత్ జోడో షురూ**

**కంది, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మండలంలోని బేగంపేట్ తండాలో సోమవారం కాంగ్రెస్ నాయకులు హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు సమకూర్చే పథకాలపై ప్రజలకు వివరించారు. అంతకు ముందు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జండాను కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘురాం గౌడ్, అధ్యక్షులు, నాయకులు మోతిలాల్ నాయక్, ప్రకాష్, రాంచెందర్, సుదర్శన్‌గౌడ్, గ్రామ సర్పంచ్ రాజేందర్ నాయక్, ఉప సర్పంచ్ ఈదులకంటి మహేష్ గౌడ్, మీడియా చైర్మన్ రాంసింగ్ మహేష్ గౌడ్, సాయి, ప్రసాద్, చింటు, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**మనూర్‌లో..**

**మనూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మండలంలోని ముగ్ధమ్‌పూర్, తుమ్నూర్ గ్రామాల్లో సోమవారం టీ పిసిసి ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమం ప్రారంభమయింది. అంతకు ముందు మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న నల్లపోచమ్మ తల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తుమ్నూర్, ముగ్ధమ్‌పూర్ గ్రామాల్లో హాత్‌సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా రాహుల్ గాంధీ పేర్కొన్న, హామి చేసిన మాటల కరపత్రాలను గ్రామాల్లోని ప్రజలకు పంపిణి చేశారు. అంతకు మందు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జండాలను సంజీవరెడ్డి కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తుండగా ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ రానున్న శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని, అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాల ను, చేపట్టే అభివృద్ధి పనుల వివరాలను అందచేశారు. గ్రామాల్లోని గడపగడపకు వెళ్లి రాహుల్ గాంధీ సందేశ పత్రాలను అందచేస్తామన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి, నాయకులు, ప్రజాప్ర తినిధులు పల్వాఇ పరనుశ రామ్ రాథోడ్, గుండేరావు పాటిల్, బ్రహ్మానందరెడ్డి, విఠల్‌రావు, రాజు, అశోక్ పాల్గొన్నారు.

**హుగ్గెల్లిలో ప్రారంభమైన హాత్ సే హాత్ జోడో**

**జహీరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మండలంలోని హుగ్గెల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్‌సే హాత్ జోడో కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఏఐసిసి, టిపిసిసి ఆదేశాలు, మాజీ మంత్రి, కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ జెట్టి గీతారెడ్డి సూచనల మేరకు గ్రామంలో పార్టీ జండాను జహీరాబాద్ ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలు, చేపట్టిన అభివృద్ధిని వివరించారు. జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి జరిగింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పేదలకు భూములు, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, విద్యార్థులకు ఫీజు రియాంబర్స్‌మెంట్, అత్యవసర వాహనం 108, పేద కూలీల కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని, రైతులకు పనిముట్లు, సబ్సిడీపై డ్రిప్, పంటల బీమా పథకాలను అమలు చేసినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుఉలు పి నరసింహారెడ్డి, జడ్పీటిసి సభ్యులు నాగిశెట్టి రాథోడ్, వైసన ఎంపిపి రాములు, చరక్‌పల్లి సర్పంచ్ నర్సింహారెడ్డి, సత్వార్ సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు ఇమాంపటేల్, మల్లారెడ్డి, శుభాస్‌రెడ్డి, మల్లికార్జున్, అక్బర్ హుస్సేన్, నరసింహారెడ్డి, సోమప్ప, నాగిరెడ్డి, రాజశేఖర్, మునేందర్‌రెడ్డి, విఠల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు రాహుల్ గాంధీ సందేశ పత్రాలు పంచుతున్న టీపిసిసి ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి దృశ్యం



హుగ్గెల్లిలో కాంగ్రెస్ జండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



ఇస్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

## పెండింగ్ వేతనాలు చెల్లించడంలో అధికారులు విఫలం

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరావు

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించడంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలం అయిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరావు ఆరోపించారు. పెండింగులో ఉన్న కార్మికుల జీతాలను ఇవ్వాలంటూ సోమవారం మండంలోని ఇస్నాపూర్, రుద్రారం గ్రామాల్లో గ్రామ పంచాయతీల కార్యాలయాల ముందు ధర్నాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ గత 2 నెలలుగా జీతాలు చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. దీంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికుల కుటుంబాలు డ్వాక్రా గ్రూపులలో ప్రతినెల కట్టాల్సిన డబ్బులు కట్టలేక చాలా కుటుంబాలలో గొడవలు సైతం అవుతున్నట్లు చెప్పారు. బానూర్, ఇంద్రేశం, పోచారం, లగ్దారం ఇంకా అనేకక గ్రామాల్లో జీతాలు ఇవ్వలేదని అన్నారు. నిత్యవసర సరుకులు నూనెలు, సబ్బులు నెల నెల ఇవ్వడం లేదని అన్నారు. ఈఎస్ఐ, ఫిఫ్ సౌకర్యాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో తెలంగాణ ఉద్యమకారుడు మృతి

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం రెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుడు పోచయ్య విద్యుత్ షాక్ సర్క్యూట్ తగిలి సోమవారం ఉదయం అక్కడికక్కడే మృతిచెందాడు. ఇంటిముందు వరిపోలానికి తన స్వంత పట్టాభూమిలో వేసిన వరి పంట వద్ద లైటు వేసేందుకు వెళ్లగా విద్యుత్ షాక్ సర్క్యూట్ తగిలి పోచయ్య (35), అక్కడికక్కడే మృతిచెందాడు. లైట్ వేసే సమయంలో కళ్లకింద నీటిపదన తగల దంతో విద్యుత్ షాక్ సర్క్యూట్ తగిలి అక్కడికక్కడే మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతుడు మైలారం పోచయ్య తెలంగాణ ఉద్యమకారుడని, తెలంగాణ రాష్ట్ర సాధనలో తనవంతు పాత్ర పోషించాడని, ఇటీవల టీఆర్ఎస్ పార్టీలో ముఖ్య కార్యకర్త అని, ఆ గ్రామస్థులు తెలిపారు. చిన్న వయస్సులో అకాలమరణం పొం దడం చాలా భాదకరమైన విషయం అని పలువురు నాయకులు తమ సానుభూతిని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాదన కోసం, తన కుటుంబాన్ని సైతం పక్కన బెట్టి అహర్నిషలు కష్టపడ్డ వాళ్లల్లో పోచయ్య ఒక్కడన్నారు. ఈయన గ్రామస్థులతో, అందిరితో సన్నితంగా ఉంటూ, ఎప్పుడు నవ్వుతూ మాట్లాడేవాడని అలాంటి పోచయ్య మృతిచెండం పట్ల గ్రామస్థులు కన్నీరు మున్నీరు అయ్యారు. పోచయ్య మృతిపట్ల ఆయన కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరారు. మృతునికి భార్య కవిత, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. అల్లాదుర్గం సిఐ జార్జ్ సంఘటన స్థలానికి వెళ్ళి శవపంచనామ జరిపి, కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సిఐ జార్జ్ తెలిపారు.



మృతిచెందిన పోచయ్య (ఫైల్)

## సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** అల్లాదుర్గంలోని తాహసిల్దార్‌కు సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని లంబాడి హక్కుల పోరటం సమితి నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఫిబ్రవరి 15 నాడు బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా సెలవుదినంగా ప్రకటించాలని వారు కోరారు. ప్రభుత్వం ఇప్పటికైన సేవాలాల్ జయంతి నాడు అధికారికంగా సెలవుదినం ప్రకటించాలని లాంబాడి హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా ప్రధాన కార్యాదర్శి కెతవత్ సంతోష్ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తాహసిల్దార్ తులసీరాంకు వినతపత్రం అందజేసిన వారిలో శివరాం, అనిల్, సంతోష్, చందర్ నాయక్, ఉన్నారు.



వినతిపత్రం అదజేస్తున్న నాగేశ్వరావు, అతిమేల మాణిక్యం

## విధుల్లో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరావు

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** విధుల్లో నిర్లక్ష్యం, ప్రజలకు అందుబాటులోకి ఉండని పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయగలరని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరావు, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్యం లు డిమాండ్ చేశారు. మండలంలోని రుద్రారం పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్‌ను బదిలీ చేసి చర్యలు తీసుకోవాలంటూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, డిపిఓలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ గ్రామంలోని చెత్త డంప్ యార్డు తోషిబా పరిశ్రమ పక్కన నిర్మించడం జరిగిందని చెత్తను మాత్రం 4 నెలల నుండి గ్రామంలోని ఈద్గా వద్ద పంచాయతీ కార్యదర్శి ఆదేశాలతో చెత్తను వేస్తున్నారన్నారు. దీని వలన గ్రామ ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని పేర్కొన్నారు. కుప్పలు, కుప్పలుగా ఉన్న చెత్తను కార్యదర్శి పట్టించుకోవడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. గతంలో కూడా ఈ పంచాయతీ కార్యదర్శి పక్కనే ఉన్న ఇంద్రకరణ్ గ్రామంలో గ్రామసభలు నిర్వహించకపోవడం, అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడం జరిగిందన్నారు. ఇలాంటి పంచాయతీ కార్యదర్శిని ఎందుకు ఇలాంటి మేజర్ గ్రామపంచాయతీకి బదిలీ చేశారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని పంచాయతీ కార్యదర్శిపై వెంటనే చర్యలు తీసుకొని, ట్రాన్స్ఫర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాణిక్యం, పెంటయ్య పాల్గొన్నారు.

## 9న వీరశైవ లింగాయతులు ఛలో ఢిల్లీ

**సదాశివపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయతుల విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఓబిసి సాధనకై సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ ఉదయం 10గంటలకు న్యూడిల్లిలోని కేంద్ర ఓబిసి మంత్రిని, ఓబిసి చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బిబిపాటిల్‌లను కలువడం జరుగుతుంది కాబట్టి జిల్లాలోని వీరశైవ లింగాయత్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రసాది మధుశేఖర్, ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్‌లు కోరారు.

## పేదల కళ్ళల్లో వెలుగు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

### పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింత గోపాల్



**సదాశివపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** పేద ప్రజల కళ్ళల్లో వెలుగు నింపేందుకు ప్రభుత్వ లక్ష్యమని పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింత గోపాల్ సోమవారం పట్టణంలోని 16వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని గోల్లకేరి బ్రహ్మం కమిటి భవనంలో ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం గతంలో ఏ ప్రభుత్వాలు ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ సంఘాలు దేశంలోనే ఆదర్శమన్నారు. దేశ ప్రజలందరు బిఆర్ఎస్ పార్టీ వైపు ఎదురుచూస్తున్నారని కొనియాడారు. కంటి వెలుగు కార్యక్రమంలో పట్టణంలోని అన్ని వార్డులలో అంచలంచలుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేద ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణాభివృద్దే లక్ష్యంగా ముందుకు పోతామన్నారు. కార్యక్రమంలో కమీషనర్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్‌ను ఛేదించిన పోలీసులు

### రిమాండ్‌కు శ్రీకాంత్



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రోడ్డుపై నడుకుంటూ వెళుతున్న వివాహిత మహిళ మెడలో నుంచి పుస్తెల తాడును తస్క రించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన జిల్లా కేంద్రమైన సంగరాడ్డి పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐ శ్రీ/దర్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 4వ తారీఖున మిట్టమధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో పట్ణంలోని బాబనగర్‌కు చెందిన సువర్ణరాణి పాత బస్టాండ్ నుంచి తన ఇంటికి వెళుతున్న క్రమంలో గుర్తు తెలి యని వ్యక్తి వివాహిత సువర్ణరాణి మెడలో నుంచి 2 వరుసల పుస్తెల తాడును తస్కరించి పరారయ్యాడన్నారు. బాధిత మహిళ పట్టణ పోలీసులకు 4వ తేదీన ఫిర్యాదు చేయగా ఎస్ఐ తన సిబ్బందితో సిసి టీవి పుటేజ్‌ల ఆదారంగా కేసును ఛేధించారు. కొండాపూర్ మండలం చెర్లగోపులారం గ్రామానికి చెందిన శ్రీకాంత్ చైన్ స్నాచింగ్ చేసినట్లు గుర్తించి శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకుని విచారణ జరుపగా తానే దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. శ్రీకాంత్‌ను సోమవారం రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్ వివరించారు.

## సంగమేశ్వరాలయంలో జ్యోతిర్లింగ పడిపూజ



జ్యోతిర్లింగ పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్న రాచన్న గురుస్వామి

**సదాశివపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** శివనామ స్మరణలోని మనశ్శాంతి లభిస్తుందని మండల దినములు నిష్టతో పూజించాలని పిల్లోడి రాచన్న గురుస్వామి అన్నారు. సోమవారం సంగమేశ్వరాలయంలో జ్యోతిర్లింగ పడిపూజ కార్యక్రమాన్ని రాచన్న గురుస్వామి అధ్వర్యంలో 12లింగాలకు అభిషేకము, బిల్వార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి శివస్వాముల భజన కీర్తనలు ఆటపాటల ద్వారా భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం పడిన వెలిగించారు. మహా హారతిలో పాల్గొన్న భక్తులకు, స్వాములకు ప్రసాదాలతో పాటు అల్పాహారం వితరణ చేశారు. ఈ పడిపూజ కార్యక్రమంలో సన్నిధానం స్వాములు ఉమాపతి గురుస్వామి, గణేష్ అయ్యప్ప గురుస్వామి, పూజారులు మోహన్‌రావు, నారాయణరావు, ఆలయ కటిమి భక్త బృందం శివకుమార్, మల్లేశం, పూర్ణచందర్, రాజు, సుధాకర్, శివమాలధార స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

**మీ-సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్**

**జహీరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ప్రజల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదు మేరకు సోమవారం తహసీల్దార్ జే స్వామి మీ-సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల మీ-సేవ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జే స్వామి మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చే ప్రజల నుంచి ప్రభుత్వం నిర్దేశించిన మేరకు మాత్రమే డబ్బులు వసూలు చేయాలన్నారు. అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తే కేంద్రంపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తే ప్రజలు తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.